# 2014-2015 సంవత్సరములో మిగిలి ఉన్న లక్ష్యాలకు సంబంధించి ఔషధ మరియు సుగంధ మొక్కలను పండించు రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇచ్చు ఆర్థిక సహాయమునకు రూపొందించిన విది విధానములు.

ఆంధ్రప్రదేశ్ ఔషధ మరియు సుగంధ మొక్కల బోర్డు, ఔషధ మరియు సుగంధ మొక్కలను పండించు రైతులకు ఆర్థిక సహాయము చేయుచున్నది. అందులో భాగముగా రైతులను గుర్తించు ప్రక్రియ నుండి వారికి రాయితీ ఇచ్చు వరకు అవలంభించు విధానములో పార దర్శకత కొరకు మార్పులు తీసుకొని రావలసిన అవసరము ఎంతైన కలదు. అట్టి దిశగా ఈ దిగువున చూపబడిన విధి విధానములు అమలు కొరకు నిర్ణయించడమైనది.

1. ఔషధ మరియు సుగంధ మొక్కల పెంపకం సంబంధించి సబ్సిడీ కొరకు దరఖాస్తు చేయు రైతులు ఒక్కొక్కరు ఐదు ఎకరముల వరకు భూమిని కల్గి ఉండవలెను. లేదా ఐదు ఎకరములకు మించకుండా కౌలుకు తీసుకొని కౌలు పత్రము కల్గి ఉండవలెను.

2. పట్టాదారు / కౌలుదారు భూమికి సంబంధించిన పాస్‌బుక్‌ను పొంది ఉండవలయును మరియు దాని నకలును సమర్పించవలయును.

3. దరఖాస్తులో సర్వే నెంబరు, పొలం విస్తీర్ణము, గ్రామము, మండలము, రెవిన్యూ డివిజన్, జిల్లా మరియు మిగతా ముఖ్యమైన విషయములను పొందు పరచవలయును.

4. పట్టాదారు / కౌలుదారు తన ఆధార్ కార్డు నకలు, మొబైల్ నెంబరు / కాంటాక్ట్ నెంబరు పొందుపరచవలయును.

5. ఈ పథకం క్రింద గత మూడు సంవత్సరాలలో జాతీయ ఔషధ మొక్కలు మరియు సుగంధ మొక్కల బోర్డు ద్వారా లబ్దిపొందిన వ్యవసాయ భూములు మరియు రైతులు అనర్హులు.

6. ఔషధ మరియు సుగంధ మొక్కలను పెంచు రైతులు ఐదుగురుకు తక్కువ కాకుండా క్లష్టర్లుగా ఏర్పడవలయును. (05) ఎకరములు తక్కువ కాకుండా ఒక గ్రామములో గాని పక్కపక్కనే ఉన్న మూడు గ్రామములు మించకుండ ఔషధ మొక్కలు పండించు రైతులు లేదా కౌలుదార్లు మాత్రమే ప్రభుత్వ ఆర్థిక సహాయమునకు అర్హులు.

7. క్లష్టర్ గ్రూపు తమ గ్రూపులో ఎన్నుకోబడిన ఇద్దరు సభ్యుల పేర్లతో ఏదైనా ఒక జాతీయ బ్యాంకులో గాని, గ్రామీణ బ్యాంకులో గాని ఖాతాను తెరువవలయును. అలాగే క్లష్టర్ గ్రూపులో ఉన్న ప్రతి రైతు తమ పేరుతో ఏదైనా ఒక జాతీయ బ్యాంకులో గాని, రూరల్ బ్యాంకులో గాని స్వంత ఖాతాను కూడ తెరువవలయును మరియు అట్టి ఖాతా పుస్తకం నకలు (ఫోటోలతో కూడినవి) దరఖాస్తుకు జతపరచవలెను.

8. ఎస్.సి. ఎస్.టి. ఓబిసి సామాజిక వర్గములకు చెందిన రైతులు అట్టి వివరములు కుల ధృవీకరణ పత్రముల నకళ్ళు తమ దరఖాస్తుతో బోర్డు పరిశీలనమునకు గాను జత పరచవలయును.

9. క్లష్టర్ గ్రూప్ సంబంధిత గ్రూప్ దరఖాస్తుతో పాటు, వారి గ్రూప్‌కు సంబంధించిన ఫోటోలతో కూడిన క్లష్టర్ బ్యాంకు పాస్‌బుక్ నకలు మరియు రైతులు / కౌలుదారులకు సంబంధించిన దరఖాస్తులు పూర్తి సమాచారముతో అనగా రైతు / కౌలుదారుల బ్యాంక్ ఫోటో పాస్‌బుక్ నకలు, పట్టా పాస్‌బుక్, లీజు పత్రము, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రము నకళ్ళను వారికై నిర్దేశించిన దరఖాస్తులతో పాటు జతపర్చుకొని ఆంధ్రప్రదేశ్ ఔషధ మరియు సుగంధ మొక్కల బోర్డు వారు ప్రకటించిన తేదీల లోపు స్వయముగా కాని పోస్టు ద్వారా కాని సమర్పించవలయును. పోస్టల్ లేటుకు బోర్డు బాధ్యత వహించదు.

10. (1) ఒకవేళ దరఖాస్తులు ఎక్కువగా వచ్చినచో, మొదలు వచ్చిన దరఖాస్తుకు మొదట రాయితీ ఇవ్వబడును అను నిబంధన మేరకు రాయితీ ఇవ్వబడును.

(2) బోర్డుకు మంజూరు అయిన బడ్జెట్ వరకు మాత్రమే రాయితీ పంపిణీ చేయబడును. బడ్జెట్ పరిధి దాటి వచ్చిన దరఖాస్తులను పరిగణములోనికి తీసుకొనబడదు. మరియు ప్రతి రైతుకు గరిష్టంగా 05 ఎకరముల వరకే రాయితీ ఇవ్వబడును.

(3) పరిశీలన సమయములో చేలలో పంట ఉన్న రైతులకు మాత్రమే రాయితీలు ఇవ్వబడును. పంట తీసివేసినా లేదా పంట లేకపోయిన పక్షములో రైతులు రాయితీకి అర్హులు కారు.

11. రైతుల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిశీలన మరియు రాయితీ సిఫార్సు ఇచ్చు నిమిత్తము జిల్లా స్థాయి స్క్రీనింగ్ కమిటీల (D.S.C.) ముందు ఉంచబడును, జిల్లా స్థాయి స్క్రీనింగ్ కమిటీ రాయితీ సిఫార్సు పై నిర్ణయం తీసుకొని తుది నిర్ణయం కొరకు బోర్డుకు సమర్పించెదరు.